క్లుప్తంగా

ఓటు హక్కుపై విస్తృత ప్రచారం



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ రామకృష్ణ

యాచారం: ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని యాచారం తహసీల్దార్ బి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లల్లో తాగునీటి, విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా ఓటుహక్కు వినియోగించుకోవడానికి సౌకర్యాలు ఉన్నాయా? లేవా? అని ఆరా తీశారు. వృద్ధులకు ఎలాంటి సమస్య కలగకుండా చూడాలన్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్‌లో సాయి ప్రణవ్ ప్రతిభ



సాయి ప్రణవ్‌కు బాల్‌ను అందజేస్తున్న ఎంపైర్

తుర్కయంజాల్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం పరిధి మన్నెగూడలోని శివాజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సి డివిజన్ క్రికెట్ లీగ్ పోటీల్లో గురువారం తిరుమల క్రికెట్ క్లబ్‌కు చెందిన సాయి ప్రణవ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సత్యం కోల్ట్స్‌పై జరిగిన మ్యాచ్‌లో సాయి ప్రణవ్ 10 ఓవర్లలో 33 పరుగులిచ్చి తన స్పిన్ మాయాజాలంతో 7వికెట్‌లు సాధించి, జట్టును విజేతగా నిలిపాడు. ఈ సందర్భంగా మ్యాచ్ అనంతరం ఎంపైర్‌లు సాయి ప్రణవ్‌ను అభినందించి బాల్‌ను బహుకరించారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- సర్పంచ్ కిష్టమ్మ



ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ కిష్టమ్మతదితరులు

తలకొండపల్లి: ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కిష్టమ్మ ప్రజలకు సూచించారు. ఆధార్ కార్డులో ఏమైన తప్పులున్నచో సరి చేసుకోవాలని పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఆధార్‌లో పేర్లు మార్పు, పుట్టిన తేదీ, వేలి ముద్రలు వంటి వాటిని మార్చుకోవచ్చని ఆమె చెప్పారు. దూర ప్రాంతాల్లో ఉన్నా ఆధార్ కేంద్రానికి పోయి సరి చేసుకునే బదులు, గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఆధార్ కేంద్రంలోనే తప్పులను సరి చేసుకోవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, పాండు, లింగం, మధు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీ బీఆర్ఎస్ లక్ష్యం

యాచారం: మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పర్యటించి పార్టీ ముఖ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో బూత్‌ల వారీగా గెలుపుకోసం పని చేయాలని సూచించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుపై భరోసా ఉందని, అత్యధిక మెజార్టీయే రాబట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

కందుకూరు: మండల కేంద్రంలో నేడు(శుక్రవారం) బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం మంత్రి సబితారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కొత్తగూడ చౌరస్తాలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సామ నర్సింహారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో 11 గంటలకు కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ విజయం కోసం పనిచేస్తా

- మాడ్గుల గ్రామ పంచాయతీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక
- 40 సంవత్సరాలు పార్టీ జెండా మోశా
- అదిష్టానం ఆదేశాల మేర నడుచుకుంటా
- ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితో కసిరెడ్డి నారాయణరెడ్డి



కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

ఆమనగల్లు: కాంగ్రెస్ విజయం కోసం పనిచేస్తానని ఎన్ఆర్ఐ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రకటించారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాలుగా తన కుటుంబం కాంగ్రెస్ జెండా మోసిందని, తానుకూడా కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగుతున్నానని ఆయన చెప్పారు. గత ఏడాదికాలంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పటిష్టతకు తనవంతు కృషి చేసినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో తన అనుచరులు, అభిమానులు పోటీచేయాలని ఒత్తిడి తీసుకువచ్చారని అయినప్పటికీ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ విజయం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

సుంకిరెడ్డి నిర్ణయం హర్షణీయం..

కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుంకిరెడ్డి నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఐక్యత టీం సభ్యులు పాల్గొన్నారు.

ఇద్దరు చేతులు కలిపారు..

కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇద్దరు చేతులు కలిపారు. కల్వకుర్తి కాంగ్రెస్ టికెట్‌ను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆశించగా కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అదిష్టానం టికెట్ కేటాయించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారని అందరు భావించారు. కానీ కాంగ్రెస్ అదిష్టానం ఆదేశాల మేరకు ఇద్దరు ఒక్కటయ్యారు. దీంతో కసిరెడ్డి విజయం కోసం పనిచేస్తానని రాఘవేందర్‌రెడ్డి ప్రకటించారు.

మాడ్గుల: మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామ పంచాయతీ నాయకులు సంపత్ ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ విజయనికి ప్రతీ కార్యకర్త పనిచేయలని కోరారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి

- జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



నియామక పత్రాలు అందజేస్తున్న దశరథ్‌నాయక్, పరమేశ్

కడ్తాల్: కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చరికొండ, పల్లెచెలక గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ ఆధ్వర్యంలో చరికొండ 209, 211, 212 బూత్ కమిటీలను, పల్లెచెలక 210 బూత్ కమిటీని పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు క్రమశిక్షణతో పనిచేయాలని, ఈ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన బూత్ కమిటీలకు నియామక పత్రం అందజేశారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, లోకేశ్, ఉప సర్పంచ్ నరేశ్, నర్సింహగౌడ్, మధు, రాజు, చత్రు పాల్గొన్నారు.

పాషా, నరహరి సేవలు మరువలేనివి



తుర్కయంజాల్: వర్ధంతిలో పాల్గొన్న సీపీఎం నాయకులు



మంచాల వర్ధంతి సభలో మాట్లాడుతున్న యాదయ్య

ఇబ్రహీంపట్నం: మహబూబ్ పాష, నరహరిల స్పూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు బి. సామేల్ పిలుపు నిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవానికే భూమి ఇవ్వాలని, వెట్టిచాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప నాయకులని కొనియాడారు. వారి ఆశయ సాధనకు పోరాటాలు చేసినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లు అని సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ్, రచయిత బండి సత్తన్న, గణేశ్, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజా పోరాటాల సారధి కామ్రేడ్ పాషానరహరి స్పూర్తితో ముందుకు సాగాలని సీఐటీయూ ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ బుగ్గరాములు పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బుగ్గరాములు, తులసీగారి నర్సింహ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పాషానరహరి పోరాటాలు నిర్వహించారన్నారు. పెంటయ్య, రంజిత్‌కుమార్, జయమ్మ, భూదేవి, సూజాత, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు

యాచారంలో..

యాచారం: పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పాషా, నరహరిలు చేసిన కృషి మరువలేనివని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ పేర్కొన్నారు. నక్కర్తమేడిపల్లి గ్రామంలో వర్ధంతి నిర్వహించారు. సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాషా, నరహరిల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పాష, నరహరిలు పేదలకు భూ పంపిణీ, కార్మికులకు గిట్టుబాటు కూలి, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లాజర్, యాదయ్య, భూషణ్, మల్లయ్య పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: సిపిఎం రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతులు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి ఆశయాల కోసం కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, జిల్లా కమిటీ సభ్యులు గొరికంల నర్సింహ, ఎం సత్యానారాయణ, ఐ.భాస్కర్, జె. ఆశీర్వాదం, బి.శంకరయ్య, ఆర్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో..

మంచాల: కామ్రేడ్ పాష, నరహరి ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పగడాల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక భూపోరాటాలు నిర్వహించి భూమి లేని నిరు పేదలకు భూములు పంచిన ఘనత వారిదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్యాం సుందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రావుల జంగయ్య, రాజు, మమత, ఆవుల యాదయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యం



బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

- రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు టి. ఆచారి

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, టి ఆచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. రైతులకోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, మాయమాటాలతో ప్రజలను మభ్యపెట్టి పాలన సాగిస్తోందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ భారీ మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన 200 మంది ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, రాందాస్‌నాయక్, రెడ్యానాయక్, సాయిలాల్ నాయక్ శ్రీకాంత్‌సింగ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిలిపివేయాలని ఫిర్యాదు



కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

ఆమనగల్లు: రాష్ట్రంలో దళితబంధు, రైతుబంధు, గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో గురువారం కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కాంగ్రెస్ అడ్డుకుంటుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని తప్పుదోవపట్టిస్తుందని వారు ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పానుగోటి అర్జున్‌రావ్, పట్టణబీ ఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టి నారాయణ, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, సయ్యద్ కలీల్, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: తెలంగాణ రైతాంగానికి అందించే రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వెయ్యొద్దని రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలను విని మాణిక్ రావు ఠాక్రే రైతులకు నష్టంకలిగే విధంగా ఎన్నికల కమిషన్‌ను సంప్రదించడం బాధాకరమన్నారు. రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తకిషన్‌గౌడ్, ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోటా వెంకట్‌రెడ్డి, సర్పంచులు చెరుకు కిరణ్ కుమార్‌గౌడ్, తుడుం మల్లేశ్, పారిజాతశేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు గుండె రవీందర్‌లు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్న దశరథ్‌నాయక్



గట్టుఇప్పలపల్లిలో ఆర్థిక సహాయం చేస్తున్న బీజేపీ నాయకులు

- ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్

కడ్తాల్: పేద ప్రజలతో పాటు, వివిధ సమస్యలతో బాధపడుతున్న బాధితులకు అండగా సేవలందించేందుకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చరికొండ గ్రామంలో అనారోగ్యంతో నీలాల వసంత, జయమ్మ మృతి చెందారు. బాధిత కుటుంబాలను గురువారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు రూ.5 వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్‌లు నరేశ్, వినోద్, నర్సింహగౌడ్, సాబేర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బీజేపీ నేత తల్లోజు ఆచారి పిలుపు మేరకు, గురువారం జిల్లా కార్యదర్శి శానమోని పాండు 50 కేజీల బియ్యం, నగదు మృతుడి కుటుంబానికి సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణరావు, జంగయ్య, రమేశ్, ఈదమయ్య, విజయ్, పవన్, మోహన్, రాజు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు మాలధారులు

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇరుముడులు కట్టుకుని తుక్కుగూడ నుంచి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. భక్తులకు అన్నదానం చేశారు. మహేశ్వర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

ఆరుట్ల పాఠశాలలో ఫ్యాన్లు, తలుపులు ధ్వంసం



పాఠశాలలో ధ్వంసం చేసిన తలుపులు



విరిగిన ఫ్యాన్లు

మంచాల: దసర సెలవుల్లో పాఠశాల మూసివేయడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగుల గొట్టి, ఫ్యాన్లు ధ్వసం చేసిన సంఘటన ఆరుట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. గురువారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులు వచ్చి చూసే సరికి తలుపులు, ఫ్యాన్లు ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించారు. వెంటనే ఈ విషయాన్ని మంచాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా బెంచీలు, ఎలక్ట్రికల్ స్విచ్ బోర్డులు సైతం ధ్వంసం చేసినట్లుగా ఉపాధ్యాయులు ఫిర్యాదులో తెలిపారు. పోలీసుల విచారణలో స్థానిక విద్యార్థులే ఈ సంఘటనకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలో తప్పు తెలుసుకున్న విద్యార్థులు తమను క్షమించాలని, మరోసారి ఇలాంటి తప్పులు చేయమని వేడుకున్నట్లు తెలిసింది.

'మంచిరెడ్డి'ని మళ్లీ దీవించండి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



ఇబ్రహీంపట్నంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రశాంత్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మళ్లీ దీవించాలని ప్రజలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి కోరారు. ఇబ్రహీంపట్నంలోని వివిధ వార్డుల్లో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని ప్రధాన రోడ్లు, కాలనీల రోడ్లను బీటీ, సీసీ రోడ్లుగా మార్చారని, మంచినీటి ఎద్దడి తీర్చారని, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కేలా కృషిచేశారని, పలు ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడికి వచ్చేందుకు కిషన్‌రెడ్డి కృషిచేసిన విధానాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానికంగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న మంచిరెడ్డిని దీవించి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థి, యువజన నాయకులతో గురువారం బొంగ్లూర్‌లోని వై కన్వెన్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 30 రోజుల పాటు గ్రామాల్లోని ప్రతీ వాడలో, ప్రతీ ఓటరును కలవాలని సూచించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలే కాకుండా నియోజకవర్గంలో నిరుద్యోగులు, యువత కోసం ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన సేవల గురించి వివరించాలన్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం ఈ నెల 31వ తేదీన యువత, విద్యార్థులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జెర్కొని రాజు, జగదీశ్, పయిళ్ల తిరుమల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బద్రీనాథ్, కొప్పు రాజశేఖర్, జానీ, రాజేశ్‌గౌడ్, ప్రవీణ్, కాజు, టిల్లు, పాల్గొన్నారు.